# కేదారగౌరీ వ్రత పాట

శుక్కురవారాన సక్కంగ శ్రీలక్ష్మి
అవతారమెత్తెనే ఆదిలక్ష్మి
సిరితోడనె వచ్చెనూ మానగరికి
వచ్చె తన శాలలో వలపటాలేసుక
పుట్టినింటికి పోయి ఏమిదెస్తివి గౌరు
సిగ్గుపడతా నాతోన చెప్పమందూ || జయ ||

పసుపు కుంకుమాలు పసుపురంగు చీరె
మా వారు పేఅద్వారు మాకు ఇచ్చినవి
మిరపకాయ పట్టుచీర మిరుమిట్లు గొలుపంగ
అల్లమో బెల్లమో అరటిపండ్లు
తెప్పించి ఇచ్చినవి కేదారగౌరమ్మకు || జయ ||

రంగైన పచ్చని రైక తొడిగి
వెన్న కాచిన నెయ్యి గిన్నె లబోసుక
అన్న లకు బోసి నే తలలంటంగ
నిండు పున్న మనాడు నేనొక్కప్రొద్దుండి
నిండయిన కోనేట స్నానమాడి
నేను దెస్తునమ్మా వజ్రాలరాశీ
అల్లమో బెల్లమో అరటిపళ్ళూ
తేనెతో మాగిన తియ్యటి మామిడిపళ్ళు
తెప్పించి ఇస్తురే కేదారిగౌరమ్మకు || జయ ||

*Keywords: kedAra gauri vrata pATa, vratam pATa, gaurI vratamu, gaurI vrata, mAmiDi paLLu, vajrAla rASi, venna kAcina neyyi, paccani raika*